


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




సంపుటి - 2 సంచిక - 168 ఆదివారం 21 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## హెచ్-1బీ వీసా ఫీజు లక్ష డాలర్లు

### అమెరికా వెళ్లాలనుకునే వారికి షాక్..

హెచ్-1బీ వీసా వార్షిక ఫీజు లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ కీలక ప్రకటన

సంపన్నుల కోసం మిలియన్ డాలర్ల 'గోల్డ్ కార్డ్' వీసా

నిర్ణయంపై ఇంకా స్పందించని అమెజాన్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు




## ఇతర దేశాలపై ఆధారపడొద్దు

హెచ్1బీ వీసా ఫీజు పెంపు... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

పరాధీనతే మన నిజమైన శత్రువు అన్న ప్రధాని మోదీ

ఆత్మనిర్భర్ భారత్‌తోనే ప్రపంచంలో గౌరవం అని స్పష్టం

**సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):** భారతదేశానికి అసలైన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ బలోపేతానికి, ప్రపంచ గౌరవానికి స్వావలంబన ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ, గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో శనివారం జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."ప్రపంచంలో మనకు పెద్ద శత్రువులెవరూ లేరు. ఇతర దేశాలపై ఆధారపడటమే మన ఏకైక నిజమైన శత్రువు. ఈ పరాధీనత అనే శత్రువును మనమందరం కలిసి ఓడించాలి" అని మోదీ పిలుపునిచ్చారు.మిగతాది 2లో...





## రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా..!

### మాచర్లలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు

రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు

చెత్తపన్ను తొలగించమే కాదు..

రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా

పల్నాడ **సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త)::** రౌడీయిజం చేసినా.. విధ్వంసం చేసినా.. చూస్తూ ఊరుకోను అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మాచర్లలో అందరూ సంతోషంగా ఉన్నారని, ఇది శాశ్వతం కావాలని అన్నారు. మాచర్లలో చాలా మంది అరాచకాలు చేశారని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాచర్లలో సిఎం మీడియాతో మాట్లాడుతూ..మీ పరిసరాల్లోని చెత్తనే కాదు.. రాజకీయ చెత్తనూ తొలగించాలని, జిఎస్టి తగ్గింపుతో ముందే దసరా, దీపావళి వచ్చాయని తెలియజేశారు. నిత్యావసర ధరలు అందుబాటులోకి వచ్చాయని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చెప్పారు. చెత్త పన్ను తొలగించడంతోపాటు- చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని తెలిపారుమిగతాది 2లో...



## నేను మళ్లీ చెబుతున్నా మన మోదీ బలహీన ప్రధాని

అమెరికా హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం

ప్రధాని మోదీ బలహీన ప్రధాని అంటూ రాహుల్ తీవ్ర విమర్శ

లక్ష డాలర్లకు చేరిన వార్షిక ఫీజుతో భారతీయులపై పెను భారం

మోదీ-ట్రంప్ స్నేహం వట్టిదేనని ఆరోపించిన కాంగ్రెస్ నేతలు



2లో.

## జిల్లాల్లో కోర్టులకు మౌలిక వసతులు కల్పిస్తాం

### సిబ్బంది నియామకాలు చేపడతాం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైకోర్టు సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్‌తో సమావేశం



**హైదరాబాద సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో ప్రాధాన్యతా క్రమంలో వివిధ జిల్లాల్లో కోర్టులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అన్నారు.మిగతాది 2లో...

## ప్రకృతి పండుగ బతుకమ్మ

పూలను పూజిస్తూ.. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే గొప్ప పండుగ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి

శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సురేఖ, సీతక్క

నేడు వరంగల్‌లో పారంభ వేడుకలు - పాల్గొననున్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క, జూపల్లి

**హైదరాబాద్ సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఈ మేరకు సీఎంఓ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పూలను పూజిస్తూ ప్రకతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు, ఆడపడుచుల ఔన్నత్యా నికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా జరుపు కోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని తెలిపారు.మిగతాది 2లో...



## వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు

### : మంత్రి నారా లోకేశ్



2లో.

తిరుమల పరకామణిలో వంద కోట్ల రూపాయల దోపిడీ జరిగిందన్న లోకేశ

దొంగతనం వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని ఆరోపణ

మాజీ సీఎం జగన్, భూమనపై లోకేశ్ ఫైర్

దోచిన సొమ్ముతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని ఆరోపణ

## మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ

బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు

23నజరిగే కార్యక్రమంలో అవార్డు బహుకరణ

అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):):** మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ



చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనిడియాడింది. ఈనెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు. సినిమా నరంగంలో దాదాసాహెబ్ అవార్డు అత్యుత్తమైనదిగా గుర్తిస్తారు. మోహన్‌లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటు-డిగా రెండు, స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో మిగతాది 2లో...

## మారిన పనివేళలు..

ఏపీ అసెంబ్లీలో కీలక బిల్లులకు ఆమోదం

ఉద్యోగుల పని గంటలు రోజుకు 10కి పెంపు



2లో.

# ఇతర దేశాలపై ఆధారపడొద్దు

(మొదటి పేజి తరువాయి)

ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుందని, 140 కోట్ల మంది ప్రజల భవిష్యత్తును ఇతరుల చేతుల్లో పెట్టలేమని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం తప్పనిసరిగా ఆత్మనిర్భర్‌గా మారాలని ఆయన అభిప్రాయపడ్డారు.గత కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో నౌకా నిర్మాణాన్ని ప్రోత్సహించకుండా, విదేశీ నౌకలకు అద్దె చెల్లించడానికే వారు ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. దీనివల్ల దేశంలో షిప్పింగ్ రంగం పూర్తిగా కుప్పకూలిందని, 90 శాతం వాణిజ్యం కోసం విదేశీ నౌకలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు.

"ప్రపంచవ్యాప్తంగా సరుకు రవాణా కోసం విదేశీ షిప్పింగ్ సంస్థలకు భారత్ ఏటా దాదాపు రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తోంది. ఈ మొత్తం మన రక్షణ బడ్జెట్‌తో దాదాపు సమానం" అని మోదీ వివరించారు. అమెరికా ఇటీవల హెచ్-1బీ వీసాలపై భారీగా ఫీజులు విధించడం, భారత దిగుమతులపై సుంకాలు కొనసాగించడం వంటి పరిణామాల నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మారిన పనివేళలు..

## ఏపీ అసెంబ్లీలో కీలక బిల్లులకు ఆమోదం

**సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):**

ఏపీలోని దుకాణాలు, ఫ్యాక్టరీలు, ఇతర వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పనివేళలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. రోజువారీ పని గంటలను పెంచుతూ, మహిళలకు రాత్రి షిఫ్టులకు అనుమతినిస్తూ ప్రవేశపెట్టిన సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ మేరకు 'ఏపీ దుకాణాలు, సంస్థల సవరణ బిల్లు-2025', 'ఫ్యాక్టరీస్ సవరణ బిల్లు-2025'లను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సభలో ప్రవేశపెట్టగా, అవి ఆమోదం పొందాయి.కొత్త నిబంధనల ప్రకారం, దుకాణాలు మరియు ఇతర సంస్థల్లో రోజువారీ పని గంటలను 8 నుంచి 10 గంటలకు పెంచారు. ఫ్యాక్టరీలలో ప్రస్తుతం ఉన్న 9 గంటల పని సమయాన్ని కూడా 10 గంటలకు సవరించారు. అయితే, వారానికి మొత్తం పని గంటల పరిమితిని 48 గంటలుగానే యథాతథంగా కొనసాగించారు. దీంతో పాటు ఉద్యోగుల ఓవర్‌టైమ్ పరిమితిని కూడా గణనీయంగా పెంచారు. గతంలో మూడు నెలలకు 75 గంటలుగా ఉన్న ఓవర్‌టైమ్ పరిమితిని ఇప్పుడు 144 గంటలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

ఈ కొత్త సవరణల్లో భాగంగా మహిళల రాత్రిపూట షిఫ్టులపై ఉన్న ఆంక్షలను ప్రభుత్వం సడలించింది. ఇకపై మహిళలు తమ అంగీకారంతో రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు కూడా విధుల్లో పాల్గొనవచ్చు. అయితే, రాత్రి షిఫ్టులలో పనిచేసే మహిళా ఉద్యోగులకు పూర్తి భద్రతతో పాటు ఇంటి నుంచి కార్యాలయానికి సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత పూర్తిగా యాజమాన్యాలదేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఫ్యాక్టరీలలో పనిచేసే ఉద్యోగులకు ప్రతి ఆరు గంటల పనికి అరగంట విరామం తప్పనిసరిగా ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి వారి మొత్తం పని సమయం రోజుకు 12 గంటలు మించరాదని బిల్లులో పేర్కొన్నారు. 20 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న చిన్న సంస్థలకు కొన్ని నిబంధనల నుంచి మినహాయింపులు కల్పించినప్పటికీ, కీలకమైన భద్రతా నియమాలను మాత్రం తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# నేను మళ్లీ చెబుతున్నా మన మోదీ బలహీన ప్రధాని

## అమెరికా హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం

## ప్రధాని మోదీ బలహీన ప్రధాని అంటూ రాహుల్ తీవ్ర విమర్శ

**సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):**

అమెరికా తీసుకున్న హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం ఇప్పుడు భారత్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ పరిణామంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేను మళ్లీ చెబుతున్నా... భారత్‌కు ఒక బలహీన ప్రధాని ఉన్నారంటూ ఆయన ఘాటుగా విమర్శించారు.శనివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. హెచ్-1బీ వీసా ఫీజును 1,00,000 డాలర్లకు పెంచడం వల్ల అత్యధికంగా నష్టపోయేది భారతీయులేనని పేర్కొంటున్న ఒక వార్తా కథనాన్ని కూడా ఆయన తన పోస్టుకు జత చేశారు. 2017 జులై 5న కూడా తాను ఇదే విధంగా "భారత్‌కు బలహీన ప్రధాని ఉన్నారు" అని చేసిన పాత పోస్టును ఆయన గుర్తుచేశారు.అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 71 శాతం హెచ్-1బీ వీసాలు కలిగి ఉన్న భారతీయులపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడనుంది. గతంలో 1,700 నుంచి 4,500 డాలర్ల మధ్య ఉన్న ఈ ఫీజును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వీసా ప్రోగ్రామ్ దుర్వినియోగాన్ని అరికట్టి, దేశీయ అమెరికన్లకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ప్రభుత్వం తన ప్రకటనలో స్పష్టం చేసింది.ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వ విధానాలను తప్పుబట్టింది. కాంగ్రెస్ ఎంపీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, "ఒకవైపు ట్రంప్‌తో గొప్ప స్నేహం అంటారు, మరోవైపు భారతీయులపై ఇలాంటి భారం మోపుతున్నారు. ఆయన తనను తాను రాజులా భావిస్తున్నారు" అని విమర్శించారు. మరో కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్‌పుత్ మాట్లాడుతూ, "మోదీకి స్నేహితుడినని చెప్పుకుంటూనే అమెరికా శత్రువులా ప్రవర్తిస్తోంది. చాబహార్ పోర్టుపై ఆంక్షల నుంచి భారత వస్తువులపై 50 శాతం టారిఫ్‌ల వరకు అన్నీ మనకు వ్యతిరేకంగానే ఉన్నాయి" అని ఆరోపించారు. హెచ్-1బీ వీసా అనేది అమెరికా కంపెనీలు టెక్నాలజీ, ఇంజనీరింగ్ వంటి రంగాలలో నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను తాత్కాలికంగా నియమించుకోవడానికి అనుమతించే ఒక వర్క్ పర్మిట్. ఏటా 85,000 వీసాలను జారీ చేస్తుండగా, తాజా నిర్ణయం భారతీయ టెకీలపై, వారిని నియమించుకునే అమెరికన్ టెక్ కంపెనీలపై కూడా తీవ్ర ప్రభావం చూపనుంది.

# ప్రకృతి పండుగ బతుకమ్మ

ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబురాలను ఆట పాటలతో అందరూ వైభవంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనీ, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం ప్రార్థించారు.

తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ చిహ్నమనీ, అస్తిత్వానికి ప్రతిరూపమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సామూహిక జీవనానికి, ఐకమత్యానికి, సంఘటిత శక్తికి ప్రతీక మన బతుకమ్మ పండుగ నిలుస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రకృతిమాత బతుకమ్మ వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ నిలువెత్తు నిదర్శనమని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మలో ఉపయోగించే ప్రతి పువ్వుకీ ఔషధ గుణాలుంటా యనీ, తీరొక్క పూలతో ప్రకృతి మాతకు కృతజ్ఞత చాటే పండగ బతుకమ్మ అని కొనియాడారు. ఆడబిడ్డ ల ఆత్మగౌరవ అడ్డా అయిన ఓరుగల్లు గడ్డమీద బతుకమ్మ సంబురాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయనీ, ఆరంభ వేడుకల్లో తనతో పాటు ఇతర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క పాల్గొం టారని మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. మహిళ లకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసిందని ప్రకటించారు.

## జిల్లాల్లో కోర్టులకు మౌలిక వసతులు కల్పిస్తాం

(మొదటి పేజి తరువాయి)

సిబ్బంది నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగాఉందన్నారు. రాష్ట్రం లో న్యాయ వ్యవస్థకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన, న్యాయస్థా నాల్లో సిబ్బంది నియామకం వంటి అంశాలపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ముఖ్యంగా కొత్త జిల్లాల్లో కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతోపాటు అవసరమైన మేరకు సిబ్బంది నియామకాలను చేపట్టాలని జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ సూచించారు. ఈ అంశాలకు సంబంధించి పలు ప్రతిపాదన లను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. వీటిపై సీఎం రేవంత్‌రెడ్డి పై విధంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ శావిలి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె రామకృష్ణారావు, అడ్వకేట్ జనరల్ ఎ సుదర్శన్ రెడ్డితోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హెచ్-1బీ వీసా ఫీజు లక్ష డాలర్లు

## అమెరికా వెళ్లాలనుకునే వారికి షాక్..

## హెచ్-1బీ వీసా వార్షిక ఫీజు లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ కీలక ప్రకటన

**సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):**

అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే విదేశీ నిపుణులకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులకు జారీ చేసే హెచ్-1బీ వీసా వార్షిక ఫీజును ఏకంగా 100,000 డాలర్లు (సుమారు రూ. 83 లక్షలు)కు పెంచుతూ నిన్న ఒక కీలక ప్రకటనపై సంతకం చేశారు. ఇప్పటివరకు ఈ ఫీజు కేవలం 215 డాలర్లుగా ఉండటం గమనార్హం. దీంతోపాటు, అమెరికా పౌరసత్వం పొందేందుకు మార్గం సుగమం చేసే 'గోల్డ్ కార్డ్' వీసాను కూడా ఆయన ప్రవేశపెట్టారు. దీనికోసం వ్యక్తులు మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది.

కాంగ్రెస్ ఆమోదం లేకుండా తీసుకున్న ఈ నిర్ణయాలు కోర్టులో న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కోవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కొత్త నిబంధనలపై వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ మాట్లాడుతూ "అన్ని పెద్ద కంపెనీలు ఈ నిర్ణయానికి మద్దతుగా ఉన్నాయి. కంపెనీలు ఇకపై అమెరికన్లకు శిక్షణ ఇస్తాయి. ఒకవేళ అత్యంత నైపుణ్యం కలిగిన ఇంజనీర్‌ను తీసుకురావాలనుకుంటే వారు హెచ్-1బీ వీసా కోసం ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించవచ్చు" అని వివరించారు.



ఈ మార్పు వల్ల ఏటా జారీ చేసే 85,000 వీసాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### సంపన్నుల కోసం 'గోల్డ్'.. 'ప్లాటినం' కార్డులు

హెచ్-1బీ ఫీజు పెంపుతో పాటు సంపన్నుల కోసం ట్రంప్ రెండు కొత్త వీసా కేటగిరీలను ప్రకటించారు. 1 మిలియన్ డాలర్ల ఫీజుతో 'గోల్డ్ కార్డ్' వీసాను ప్రవేశపెట్టారు. దీని ద్వారా అమెరికా పౌరసత్వానికి మార్గం సులభతరం అవుతుంది. కంపెనీలు తమ ఉద్యోగుల కోసం స్పాన్సర్ చేయాలంటే 2 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే, 5 మిలియన్ డాలర్ల ఫీజుతో 'ట్రంప్ ప్లాటినం కార్డ్' కూడా అందుబాటులోకి రానుంది. ఈ కార్డు కలిగిన వారు అమెరికాలో 270 రోజుల వరకు ఉన్నప్పటికీ, విదేశీ ఆదాయంపై పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. అయితే ప్లాటినం కార్డ్‌కు కాంగ్రెస్ ఆమోదం తప్పనిసరి అని లుట్నిక్ తెలిపారు.

### నిపుణుల నుంచి తీవ్ర విమర్శలు

ట్రంప్ నిర్ణయాలపై బైడెన్ ప్రభుత్వంలో పనిచేసిన ఇమ్మిగ్రేషన్ అధికారి డౌగ్ రాండ్ తీవ్రంగా స్పందించారు. "ఇది పూర్తిగా చట్టవిరుద్ధమైన, హాస్యాస్పదమైన చర్య. ఇది నిజమైన విధానం కాదు, కేవలం వలస వ్యతిరేకులను సంతృప్తి పరచడానికే" అని ఆయన విమర్శించారు. ఈ నిర్ణయం కోర్టులో నిలబడదని ఆయన జోస్యం చెప్పారు. మరోవైపు, అమెజాన్, యాపిల్, గూగుల్, మెటా వంటి టెక్ దిగ్గజాలు ఈ విషయంపై తక్షణమే స్పందించలేదు. సాధారణంగా హెచ్-1బీ వీసాలను టెక్ కంపెనీలు అధికంగా వినియోగించుకుంటాయి. అమెజాన్, టాటా కన్సల్టెన్సీ, మైక్రోసాఫ్ట్, యాపిల్, గూగుల్ వంటి కంపెనీలు ఈ వీసాలపై వేలాది మంది ఉద్యోగులను నియమించుకుంటున్నాయి. తాజా నిర్ణయం ఈ కంపెనీలపై, ముఖ్యంగా భారతీయ ఐటీ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

# వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు

## : మంత్రి నారా లోకేశ్

**సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి పరకామణిలో వంద కోట్ల రూపాయలకు పైగా భారీ దొంగతనం జరిగిందని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు చివరకు భక్తులు పవిత్రంగా భావించే శ్రీవారి సొత్తును కూడా వదల్లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. జగన్... దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేశారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్... చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టారు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టీటీడీ చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు గారు... అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ... ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా ఏం జరుగుతుందో తెలిసినప్పటికీ జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడి, గుడిలో హుండీని దోచేసిన పాపాల గత పాలకుడు జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. రేపు నిందితులే వైసీపీ పాపాల చిట్టా విప్పబోతున్నారు" అంటూ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు వీడియోను కూడా పంచుకున్నారు.

# రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా..!

(మొదటి పేజి తరువాయి)

ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు. ఆరోగ్య బీమాకు సాంకేతిక సాయం చేసేందుకు బిల్ గేట్స్ ముందుకొచ్చారని, 2047 కల్లా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా మాచర్లకు తాగునీటి సమస్య ఉందని అన్నారు. కేంద్రంతో మాట్లాడి చిల్లీ బోర్డు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం బాగా తగ్గాలని అధికారులకు సూచించారు. యూరియా వల్ల వ్యాధులు పెరుగుతాయని.. పంజాబ్ పరిస్థితి చూశామని, మాచర్లకు వందపడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నానని వెల్లడించారు. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఇప్పుడు మాచర్లకు ఎవరైనా స్వేచ్ఛగా




వచ్చే పరిస్థితి కల్పించామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ. వేలు ఇస్తున్నామని అన్నారు.మీ ఇళ్ల వద్దకు వాహనాలు పంపిస్తామని..పాత వస్తువులు ఇవ్వండని, విశాఖ, గుంటూరులో వేస్ట్ టు- ఎనర్జీ ప్లాంట్లు- ఉన్నాయని అన్నారు. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో ఎ÷-లాంట్లు- నిర్మిస్తామని, సంజీవని ప్రాజెక్టు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా అందరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, పేదవారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ వైద్యసేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందజేస్తామని అన్నారు. మాచర్లను మోడల్ మున్సిపాలిటీ-గా మారుస్తామని, పశువులకు హాస్టళ్లు నిర్మిస్తామని.. అన్నింటిని అక్కడికే తరలిస్తామని చెప్పారు. పశువులకు షెడ్లు కట్టిస్తామని.. గడ్డి అక్కడికే పంపిస్తామని, పల్నాడు జిల్లాలో పేదరికం తగ్గేందుకు ప్రత్యేక నిధులు ఇస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో మాచర్లలో ప్రజాస్వామ్యం లేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మాచర్లలో చాలా అరాచకాలు జరిగాయని.. అన్నీ చూశామని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో మాచర్లలో స్వాతంత్య్రం వచ్చిందన్న ఆనందం ప్రజల్లో ఉందని తెలిపారు. గతంలో ఆత్మకూరు రాకుండా తనను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికలకు వస్తే దాడులు చేశారని గుర్తుచేశారు. పల్నాడు వైసీపీ నేతలను ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ చంద్రబాబు హెచ్చరించారు. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలపై వైసీపీ నేతలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదామని పిలుపునిచ్చారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తున్నామని ప్రకటించారు. కొందరు మాటలు మాత్రమే చెబుతారని.. తాము చేతల్లో చూపిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఆదాయం పెరగాలనేదే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. చెత్త నుంచి పెద్దఎత్తున సంపద సృష్టించే అవకాశం ఉందని.. త్వరలోనే రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేస్తామని వివరించారు. జూన్ 26వ తేదీకి ఏపీ మొత్తం ఎ÷-లాస్టిక్ రహితంగా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

(మొదటి పేజి తరువాయి)

ఆయన గౌరవాన్ని మరింత పెంచింది.మలయాళం సహా 5 భాషల సినిమాల్లో మోహన్‌లాల్ నటించి మెప్పించారు. భారతీయ సినీ పరిశ్రమకు మోహన్ లాల్ చేసిన సేవలు, ఆయన సినీ ప్రస్థానం ఆదర్శనీయం అని.. నటు-డిగా, దర్శకుడిగా, నిర్మాతగా భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గానూ 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డు ప్రకటించినట్లు- భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. మోహన్ లాల్ ప్రస్తుతం హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'వృషభ'. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. నంద కిషోర్ దర్శకత్వంలో కనెక్ట్ మీడియా, బాలాజీ -టెలిఫిలిమ్స్‌తో కలిసి అభిషేక్ వ్యాస్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీ టీజర్ ఇప్పటికే విడుదలైంది. 'యుద్ధాలు, భావోద్వేగాలు, గర్జన'.. ఈ సినిమా కథ ఇదే. మైథాలజీతో పాటు- యాక్షన్, డ్రామా, సస్పెన్స్ ఇలా అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతోన్న



ఈ చిత్రంలో మోహన్ లాల్ నట విశ్వరూపాన్ని చూస్తారని మేకర్స్ చెప్పారు. తెలుగు, మలయాళం భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమా రిలీజ్ కానుంది. తెలుగులో ఆయన నటించిన జనతా గ్యారేజ్ మంచి పేరు సంపాదించింది. మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. ఆయనతో కలిసి దిగిన ఫొటోను పంచుకుంటూ మోహన్‌లాల్ నట వైవిధ్యాన్ని ప్రధాని ప్రశంసించారు. మలయాళ సినిమాకు దివిటీలా నిలిచారని కొనియాడారు. కేవలం మలయాళమే కాకుండా, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లోనూ అద్భుతమైన పాత్రలు పోషించారని, ఎంతో స్ఫూర్తిని నింపారని అన్నారు. మరో మలయాళ స్టార్ మమ్ముటి కూడా మోహన్‌లాల్‌కు అభినందనలు తెలిపారు. తనకు మోహన్‌లాల్ సోదరుడివంటివారని, ఆయన అద్భుత సినీ ప్రయాణినికి ఈ అవార్డు తగిన గుర్తింపు అని అన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



## ముప్పారంలో యూనియన్ బ్యాంక్‌లో మోసం బహిర్గతం

**హనుమకొండ బ్యూరో /సెప్టెంబర్ 20 (జర్నలిస్టు వార్త )**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ముప్పారము గ్రామ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. బ్యాంక్ పై అధికారులు తనిఖీలు జరిపిన సందర్భంగా ఈ అక్రమాలు బయటపడ్డాయి. సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారయముప్పారము బ్రాంచ్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న ఆర్కల సురేష్ తన కుటుంబ సభ్యుల పేర్లతో అదే బ్రాంచ్‌లో అకౌంట్లు ఓపెన్ చేసి, ఎటువంటి బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టకుండానే నకిలీ పత్రాలు సృష్టించి సుమారు రూ.73 లక్షల విలువైన గోల్డ్ లోన్లు తీసుకున్నాడు.అధికారుల ఫిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు సీఐ తెలిపారు.

## ఎంబీబీఎస్ లో సీట్ సాధించిన ప్రొబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని



**గణపురం/ సెప్టెంబర్20 (జర్నలిస్ట్ వార్త):**గణపురం మండల కేంద్రానికి చెందిన బొల్లి బాబు ప్రేమలత ల కూతురు బొల్లి భవ్య శ్రీ మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హైస్కూల్లో 10వ తరగతి వరకు చదివి అనంతరం విద్వాన్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఎంబిబిఎస్ ఆసిఫాబాద్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది కావున ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు పేరెంట్స్ పాల్గొని విద్యార్థినికి ఘనంగా శాలువాతో సన్మానించి మేమెంటో అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకొచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థిని కష్టపడి జీవితంలో తమ లక్ష్యాల్ని సాధించాలని కోరారు కార్యక్రమం లో మేనేజ్మెంట్ టీచర్స్ తల్లిదండ్రులు విద్యార్థిని అభినందించారు

## భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో కిష్టారం గ్రామంలో 2కే మారథాన్



**సత్తుపల్లి/సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు, జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి చూచనలమేర, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆదేశానుసారం శనివారం సత్తుపల్లి మండల అధ్యక్షుడు శాలి శివకృష్ణ ఆధ్వర్యంలో సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా కిష్టారం గ్రామంలో 2కే మారథాన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు మాట్లాడుతూ సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ముఖ్యంగా "స్వచ్ఛ భారత్, ఆపరేషన్ సింధూర్" పై చిత్రలేఖనం పోటీలు నిర్వహించబడ్డాయని అన్నారు.ఈకార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన అందరికీ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా పక్షం సత్తుపల్లి రూరల్ కన్వీనర్ వసంతరావు, కో కన్వీనర్ ఏస్ కె రహంతుల్లా,మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు రెహ్మాతుల్లా, మేరుగు శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

### ప్రధాన ఉపాధ్యాయురాలు శోభ, అంగన్వాడీ టీచర్ నల్లభారతి

**నర్సంపేట/సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ అయిన బతుకమ్మ పండుగ సంబరాలు నర్సంపేట పట్టణంలోని రామాలయం ప్రాథమిక పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి నేతృత్వంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలతో దేవుళ్లను పూజిస్తాము. పూలనే పూజించే ఏకైక



పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ సంస్కృతి ప్రకారం ఈ వేడుకలను భూదేవి స్వరూపంగా పుట్టమను తీసుకువచ్చి ఐదు మెట్ల పీఠం తయారు చేసి బొడ్డెమ్మను ప్రతిష్టించి తొమ్మిది రోజులు వేడుక చేస్తారని తెలిపారు. ఆ తర్వాత రోజు నుండి బతుకమ్మ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమౌతాయి అని తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలు కొంత కనుమరుగవుతున్న వేళ పిల్లల సమక్షంలో ఈ వేడుకలు చేయడం వల్ల వారికి ఈ పండుగలు ప్రాధాన్యత తెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, ఉపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు రవీందర్,వెంకటేశ్వర్లు,అంగన్వాడి టీచర్ నల్లభారతి, గౌసియా, ఆయా సునీత,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యురాలు క్యాతం తేజశ్రీ, కోమాండ్ల జ్యోతి,ఇమ్మడి మంజుల, సామల విజయ,గొల్లపల్లి జ్యోతి రాణి, బానోత్ వినోద, శిరీష, మేడిద లావణ్య, మంద సుమలత, పెరుగు కవిత, క్యాతం సౌమ్య, సరోజన, జిలుకర శోభ, పూజారి అశ్విని, భద్రమ్మ,కోమాండ్ల సుగుణ, చల్ల విజయ తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని నాశనం చేసిందే బిఆర్ఎస్: కడియం శ్రీహరి

**రాజీనామా చెప్పే హక్కు బిఆర్ఎస్‌కి లేదు**

**21నెలల్లోనే రూ.1,026 కోట్ల అభివృద్ధి నిధులు**

**రానున్న మూడేళ్లలో మరో రూ.2వేల కోట్లు తెస్తా**





**హనుమకొండ బ్యూరో /సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రాన్ని నాశనం చేసిందే బిఆర్ఎస్ అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు. "నన్ను రాజీనామా చేయమనే హక్కు బిఆర్ఎస్‌కి లేదు. ఆనాడు బిఆర్ఎస్‌లో చేరిన 36 మంది ఎమ్మెల్యేలు ఎందుకు రాజీనామా చేయలేదో కేసీఆర్ చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు.వేలేరు, ధర్మసాగర్ మండలాల్లో రైతు వేదికల వద్ద కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వేలేరు మండలానికి చెందిన 13మందికి రూ.13.01 లక్షల చెక్కులు, 19మందికి సీఎం సహాయనిధి కింద రూ.5.77 లక్షల చెక్కులు అందజేశారు. ధర్మసాగర్ మండలానికి చెందిన 21మందికి రూ.21.02 లక్షల చెక్కులు, 41మందికి రూ.12.38 లక్షల సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతోనే 21నెలల్లో రూ.1,026 కోట్ల అభివృద్ధి నిధులు తెచ్చానని శ్రీహరి తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో మరో రూ.2వేల కోట్ల నిధులు తెచ్చే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గాన్ని పట్టించుకోని బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు పాదయాత్రలు చేయడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. కాలువల గురించి మాట్లాడే అర్హత లేని వారు ఇప్పుడు పెద్దలు అవతరిస్తే అది హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు.ఏనుగు వెళ్తుంటే కుక్కలు మొరుగుతాయి.. అలాంటి వారిని నేను పట్టించుకోను. ఎవరెంత రెచ్చగొట్టినా నేను రెచ్చిపోను. నా లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే" అని శ్రీహరి స్పష్టం చేశారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, సన్న బియ్యం, రైతు భరోసా వంటి పథకాలు పేదలకు మేలు చేస్తున్నాయని వివరించారు. ఈ ఏడాది డిసెంబర్ 31లోగా గండి రామారం లిఫ్ట్-1 పనులు పూర్తి చేసి వేలేరు, చిల్పూర్ మండలాలకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**నర్సంపేట/సెప్టెంబర్ 20(జర్నలిస్టు వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట లో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరానంటాయి.

ప్రభుత్వం ప్రకటించిన విధంగా కళాశాలకు దసరా సెలవులు రావడంతో ముందస్తుగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన, మహిళా సాధికారిత విభాగము, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో బతుకమ్మలను పేర్చి విద్యార్థులు సంబరాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ దంపతులు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నవీన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా బతుకమ్మ ఆటపాట కు కళాశాల వేదికైందని బతుకమ్మ పండగ తెలంగాణా సంస్కృతీ, సంప్రదాయాలకు, ఆత్మీయత అనుబంధాలకు ప్రతీక అని తెలియచేస్తున్నాము ఈ పండుగకు శాస్త్రీయత ఉందని ఇది ప్రకృతి పండుగ ప్రతి పువ్వుకు ప్రతి ఆకుకు ఒక ప్రత్యేకత ఉందని తెలంగాణకు ప్రత్యేకమైన ఈ పండుగ ప్రకృతి, స్త్రీతత్వం మరియు దైవత్వంతో ముడిపడి ఉంది. "బతుకమ్మ" అంటే "జీవితాన్ని ఆహ్వానించు" అని అర్థం. ఈ పండుగ దుర్గాష్టమి నాడు ముగుస్తుంది



మరియు బతుకమ్మ అంటే గౌరీ దేవి ప్రతిరూపంగా భావిస్తారు అని పేర్కొన్నారు. మహిళా సాధికారిత విభాగం అధ్యక్షురాలు ఎస్. రజిత మాట్లాడుతూ బతుకమ్మ మహిళల పండుగని ఇది స్త్రీతత్వానికి ప్రతిరూపమని ప్రకృతి ఆరాధనలో భాగంగా భూమిపై లభించే పువ్వులను ఉపయోగించి బతుకమ్మనుపేర్చి చివరికి నీటిలో నిమజ్జనం చేయడం జరుగుతుంది.ఈ పండుగ తెలంగాణ రాష్ట్రం యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని సూచిస్తుంది. సాంఘిక సమానత్వాన్ని కూడా ఈ పండుగ ప్రతిరూపమని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం రాంబాబు ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, మహిళా సాధికారిత విభాగం సభ్యులు ఆర్. రుద్రాణి,డాక్టర్ బి.గాయత్రి, మాధవి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అనిత తోపాటు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ, అకాడమీక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్, డాక్టర్ ఎం. సోమయ్య, ఎస్.కమలాకర్, డాక్టర్ రాజీరు, డాక్టర్ బద్రు,డాక్టర్ పూర్ణచందర్, వీరన్న, పిడి రమేష్, డాక్టర్ గ్లోరి, ఎండి నిజాం, రాకేష్, డాక్టర్ దేవేందర్, సతీష్,దివ్య, స్వప్న, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






**ఖమ్మం బ్యూరో/ సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):** అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలం వారీగా గ్రామీణ ప్రాంతాల పరిసరాలలో అందుబాటులో ఉన్న ఇసుక వనరులు, ఇతర గనుల వివరాలకు సంబంధించిన సర్వే రిపోర్టులు తయారు చేసి పకడ్బందీగా అందించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ రవాణా అంశంలో నియంత్రణ సాధించాలని, పత్రికలలో రెగ్యులర్ గా అక్రమ ఇసుక, మట్టి రవాణాపై వార్తలు వస్తున్నాయని, పెద్దగా స్పందన ఉండటం లేదని, దీనిని వెంటనే సవరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇసుక, మట్టి రవాణా కోసం జారీ చేసిన అనుమతులను సమీక్షించుకొని నిబంధనలు అమలు అవుతున్నాయో లేదో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కూడా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందుతుందని, మనం జారీ చేసిన అనుమతులు మేరకే ఇసుక రవాణా జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అన్నారు.జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు పెంచాలని అన్నారు. అక్రమాల నియంత్రణకు పక్కా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులు రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు.మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎక్కడా అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఓ. ఏ. శ్రీనివాస్, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, టి.జి.ఎం.డి.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ శంకర్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిట్టింగ్ లు బెల్ట్ షాపులపై ఎక్సైజ్ సి ఐ కి ఫిర్యాదు

**- అంగన్వాడి కోడిగుడ్లు పర్మిట్ రూంలో ప్రత్యక్షం అవడం దారుణం**

**- ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్.**

**హుజురాబాద్/సెప్టెంబర్20 (జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ మండలం వ్యాప్తంగా వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి విచ్చలవిడిగా బెల్టు షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ లిక్కర్ మాఫియా బరితెగించింది అని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే అక్రమ సిట్టింగ్ లపై బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ లోని మద్యం షాపులు సిండికేట్ గా ఏర్పడి బెల్ట్ షాపులను విచ్చలవిడిగా తమ కనుసైగలలో నడిపిస్తూ ఒక ప్రత్యేకమైన స్టిక్కర్ వేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని అదేవిధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ




నిబంధనలకు పూర్తి విరుద్ధంగా పర్మిట్ రూములలో సిట్టింగ్ ఏర్పాటు చేసి ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లేని కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవల పర్మిట్ రూములలో అంగన్వాడి గుడ్లు విక్రయించడం విస్మయానికి గురిచేసిందని గ్రామాలలో మద్యం ఏరులై పారుతుందని 24 గంటలు గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయించడం వల్ల యువత మద్యానికి బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తక్షణమే లిక్కర్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు ఇట్టి విషయమై ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేస్తానని తప్పకుండా సదరు సిట్టింగ్ బెల్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఈ విషయమై ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**-ఎంపీడీవో జి కిషన్.**




**రాయపర్తి/సెప్టెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఎదగాలని ఎంపీడీవో జి కిషన్ అన్నారు. శనివారం మండలంలోని మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు.విద్యార్ధులు మానసికంగా,శారీరకంగా,జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమం తోడ్పడుతుందని అన్నారు.పదవ తరగతి విద్యార్దులు ప్రణాళిక బద్దంగా చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శి విజేందర్,ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**రాయపర్తి/సెప్టెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గోక కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం బాధిత కుటుంబాన్ని మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం,ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్,పరుపాటి రవీందర్ రెడ్డి, బైరు యాకన్న, గబ్బేట యాకయ్య, బాధ సారయ్య, పసునూరి శ్రీనివాస్, గుడెల్లి వెంకటయ్య, సంకినేనిఎల్లస్వామి, కోలా సంపత్, బాధ సుధాకర్, బిక్షపతి, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు




**రాయపర్తి/సెప్టెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనగ%శీ%ధుల సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిదర్శనం అని అన్నారు.ప్రకృతిని దైవంగా భావించి పూజించడం బతుకమ్మ పండుగ ప్రత్యేకం అన్నారు.విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడారు.అనంతరం మండల కేంద్రంలోని మంచి నీళ్ళ చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పోగులకొండ వేణు,బొమ్మెర కళ్యాణ్, ఉపాధ్యాయులు రాజు, సునీల్ చైతన్య, పద్మ, శైలజ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో అనుమతులు లేకుండా
# యదేచ్ఛగా మట్టి తరలింపు

**బయ్యారం/సెప్టెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):**
బయ్యారం మండలకేంద్రంలో శనివారం, ఆదివారం వచ్చిందంటే అక్రమ మట్టి దందా జరిపే వారికీ పండుగే. ఇలా కొంతమంది అక్రమ మట్టి మాఫియా నడిపించే వ్యక్తులు తమ పలుకుపడితో ఎటువంటి మట్టి అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా మట్టిని తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నట్లు పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.శనివారం ఉదయం నుండి మండలంలోని చర్లపల్లి శివారు ఫారెస్ట్ గెస్ట్ హౌస్ ప్రక్కన సరిహద్దు ప్రాంతంలో జేసిబి సహాయంతో మట్టిని త్రవ్వుతు ట్రాక్టర్ల ద్వారా మండల కేంద్రంలో నుండి వయా ధమారచెరువు మీదుగా



తొలకాలు సాగిస్తూ సొమ్ముచేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.
దీనిపై మండల తహశీల్దారు నాగరాజును వివరణ కొరగా ఇప్పటి వరకు మట్టి తొలకాలకు ఎవరికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు.పట్టా భూమి అయినా అనుమతి లేకుండా మట్టి దందా జరిపితే రైతు పట్టా రద్దు చేస్తామని, మట్టి తొలకాలకు ఉపయోగించిన జెసిబి,ట్రాక్టర్లను సిజ్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందించిన...
## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్

**సత్తుపల్లి/సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి పట్టణం లోప్రభుత్వం ఏస్ బిఏస్ కాలేజీ లో ప్రిన్సిపాల్, స్టాఫ్ స్టూడెంట్స్ తో కలిసి" ఫ్రెషర్స్ డే " వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ మట్టా రాగమయి,డాక్టర్ మట్టా దయానంద్,రాగమయి హాజరై బతకమ్మ వేడుకలు జరిపారు. శ్రీ బండి శోభనచలం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఆశా స్వచ్ఛంద సంస్థ అద్వార్యంలో యూనిఫామ్స్, నోట్ బుక్స్ అందించారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ



ప్రిన్సిపాల్, స్టాఫ్ సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణం మాజీ



కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

**రాయపర్తి/సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):**
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ చేపట్టిన సేవా పక్షోత్సవాల లో భాగంగా శనివారం మండల కేంద్రంలో తహసిల్దార్,ఎంపీడీవో కార్యాలయంలో బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అద్యక్షుడు నూనె అనిల్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ సేవా పక్షం పేరు మీద పక్షం రోజుల పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.రక్త దానం శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసి ఈ రోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.నరేంద్ర మోడీ మొదటి సారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే స్వచ్ఛ భారత్ పథకాన్ని



ప్రారంభించారని అన్నారు.ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడం తో పాటు స్వచ్ఛ భారత్ క్రింద చేపట్టిన పారిశుద్య చర్యల కారణంగా దేశంలో అంటురోగాలు, విషజ్వరాలు వంటి అనేక సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలకు రక్షణ కవచం లా ఉపయోగపడుతుంది అని తెలిపారు.మోడీ పిలుపుమేరకు ప్రజలు స్వచ్ఛందంగా ఈ స్వచ్ఛ భారత్ లో పాల్గొంటూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారని అన్నారు. అంటువ్యాధులు మలేరియా, టైఫాయిడ్, వంటి డయేరియా రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది అని, దీనికి స్వచ్ఛ భారత్ నాంది అని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్లకొండ రవి, బిజెపి జిల్లా నాయకులు గడ్డం నరేందర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, బిజెపి మండల ఉపాధ్యక్షులు గోరంట్ల ప్రభాకర్,యువ మోర్చ మండల అధ్యక్షుడు మంచాల సుమన్ యాదవ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారె అశోక్, కార్యకర్తలు రాకేష్ దినేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కొలువులు సాధించిన మిస్టు కళాశాల విద్యార్థులు

**సత్తుపల్లి/సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):**
స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో 2019–2023 కాలవ్యవధిలో బీటెక్ ఈ సీ ఈ విభాగంలో విద్యను అభ్యసించిన ఇద్దరు విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం కొలువలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని.హరికృష్ణ తెలియజేశారు.వీరిలో వి.యం. బంజర గ్రామంలోని సోమ్లా నాయక్ తండాకు చెందిన కేలోతు. ఫనీల్ రైల్వే జూనియర్ ఇంజనీర్ గా చెన్నైలో ఉద్యోగం పొందడం జరిగింది. ఇతని తల్లిదండ్రులు కేలోతు బాలాజీ – భద్రమ్మ.అదే విధంగా కల్లూరు మండలం బత్తులపల్లి గ్రామానికి చెందిన బానోతు.సాయిరాం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బెల్ (భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ )లో ప్రోబి షనరీ ఇంజనీర్గా బెంగళూరులో ఉద్యోగం పొందడం జరిగింది.
ఇతని తల్లిదండ్రులు బానోతు బాలాజీ – ద్వాలి.
ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన ఇద్దరు విద్యార్థులను కళాశాల యాజమాన్యం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు మాట్లాడుతూ మదర్ తెరిసా అటానమస్



ఇంజనీరింగ్ కళాశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యా బోధనతో పాటు అర్థమెటిక్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ ను నేర్పించడం మరియు కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ వెన్నంటియుండి అందించిన ప్రోత్సాహం ద్వారా మాకు ఈ విజయం సాధ్యమైనదని అన్నారు.ఈ సందర్భంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని. హరికృష్ణ మాట్లాడుతూ ఈ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడే



కష్టాన్ని గుర్తించి ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో, క్రమశిక్షణతో నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని ఉన్నత కొలువులను సాధించి కళాశాలకు, తల్లి–దండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు.ఈ కొలువులను సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి. రామచంద్ర రావు, ఈ సీ ఈ విభాగం అధిపతి డాక్టర్ ఉదయ్ కిరణ్ భార్గవ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

## పెన్షన్ పెంచాలని వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్20 (జర్నలిస్ట్ వార్త) :**
ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, బీడీ కార్మికులకు పెన్షన్ పెంచాలని కోరుతూ మండలం లోని తాటికొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారపాక సంపత్ మాదిగ అధ్యక్షతన శనివారం గ్రామపంచాయతీ కార్య దర్శి సత్యనారాయణకు, కారోబర్ సలీం కు వినతి పత్రంఅందజేశారు. ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఅధ్యక్షుడు మారపాక సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా చెప్పిన విధంగా వికలాంగులకు 6 వేల రూపాయలు, వృద్ధులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు,నేత,గీత బీడీ కార్మికులకు, ఇతర చేయూత పెన్షన్ దారులకు 4 వేల రూపాయలు



పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు, చేయూత పెన్ష న్ దారులకు వెంటనే పెన్షన్ పెంచి ఇవ్వాలని, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని లేనియెడల మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్ దారులతోకలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు మారపాక ఎల్లస్వామి, ప్రధాన కార్యదర్శి మారపాక నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు,మాజీ వార్డు సభ్యుడు మారపాక



నాగరాజు,అంతపురం ఈశ్వర్, నల్ల ప్రమోదు, ఆశీర్వా దం, బాణాల రాజు,ఆర్ మల్లేష్, ఐలోని వెంకటయ్య తదితరులుపాల్గొన్నారు.అదేవిధంగా స్టేషన్ ఘన్పూర్ పట్టణకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వికలాం గులకు, వృద్ధులకు, వితంతువులకు,బీడీ కార్మి కులకు పెన్షన్ పెంచాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుర్రం నవీన్ ఆధ్వర్యంలో వినతి పత్రం వినతి పత్రం అందజేశారు.

## మోడీ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన గంటె ఉపేందర్ యాదవ్

**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్20 (జర్నలిస్ట్ వార్త) :**
స్టేషన్ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ధవాఖానలో భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో చిల్పూర్ మండల బీజేపీ అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్, వారి బృందం రక్తదానం చేసి కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈసందర్భంగా గంటె ఉపేం దర్ యాదవ్ మాట్లాడుతూ మనదేశానికి అహర్నిశలు కష్టపడి సేవలందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ జన్మది నంసందర్భంగా రక్తదానంచేయడం ఎంతో గర్వకారణం అని,రక్తదానం చేసి ప్రాణాలను కాపాడటం కన్నా



గొప్ప సేవ ఇంకేమీ లేదని అన్నారు. మేమందరం మోడీ ఆశ యాలను అనుసరిస్తూ, సేవాకార్యక్రమాలద్వారా సమా జానికి ఉపయోగపడేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్ గౌడ్,ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షుడు రాడపాక ప్రదీప్ కుమార్,జిల్లా సోషల్



మీడియా కన్వీనర్ కాదు గాయా రమేష్, చిల్పూర్ మండల్ సోషల్ మీడియా కన్వీనర్ గుంజ రఘుపతి,గాదె విశ్వ బీజేపీ నాయకు లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### -ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి




**వరంగల్ బ్యూరో/సెప్టెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యొక్క 49వ ఆవిర్భావ దినోత్సవ(21-9-2025) ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి సభకు ఆహ్వానం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీ ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారంభం ఉదయం 11 గంటలకు, వేదిక: ఆర్ట్స్%అ% సైన్స్ కాలేజ్ మేనేజ్మెంట్ భవనం,సుబేదారి,హనుమకొండ అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో జరుగు సభను వర్షం కారణంగా వేదిక స్థలాన్ని మార్చడం జరిగింది,దశపారమిత పారాయణం (10రోజుల కార్యక్రమం) నేడే ప్రారంభం, కావున ఉమ్మడివరంగల్ జిల్లా పరిధిలోని గ్రామ, మండల, జిల్లా,రాష్ట్ర శాఖ ప్రతినిధులు, ప్రముఖ అంబేద్కర్ వాదులు, విద్యావంతులు సమయం పాటిస్తూ, ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం యొక్క ప్రచారం కోసం సహకరించినారో అదేవిధంగా ర్యాలీ సమావేశం కొరకు సహకరించి సభను ర్యాలీ, సమావేశం దిగ్విజయం చేయాలని కోరారు.

# పి వై ఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### - పి వై ఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం



**బయ్యారం/ సెప్టెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం:...ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 25 26 తారీకులలో సూర్యాపేట జిల్లా కోదాడ టౌన్ లో రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది. నిర్మాణం పని విధానంపై కామ్రేడ్ బండారు ఐలయ్య పి వై ఎల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, మతం పాసిజం అంబటి నాగయ్య ,విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు ,కామ్రేడ్ జేవీ చలపతిరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, నిరుద్యోగ సమస్యకామ్రేడ్ గౌని ఐలయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల జీవిత చరిత్రకామ్రేడ్ మధు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తదితరులు పాల్గొని రాజకీయ శిక్షణ తరగతులపై ప్రసంగిస్తారు. కావున యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయవలసిందిగా పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు.

# బయ్యారం సొసైటీ ఎరువుల కేంద్రాలల్లో ఒకే రోజు 65 టన్నుల యూరియా పంపిణి



**బయ్యారం/సెప్టెంబర్20 (జర్నలిస్ట్ వార్త):** జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశానూసారం మండల ప్రత్యేక అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాస్ ఆధ్వర్యంలో బయ్యారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం స్పెషల్ ఆఫీసర్ ఆది నారాయణ గారి పర్యవేక్షణ లో ఈ రోజు సొసైటీ ఎరువుల కేంద్రాలలో రైతులకు రెవిన్యూ మరియు %ROFR% భూమి పట్టాల వివరాల ప్రకారం రైతులకు ముందస్తు సమాచారం అందించి ఒకే రోజు అన్నీ ఎరువుల కొనుగోలు కేంద్రాలల్లో 65 మెట్రిక్ టన్నుల యూరియాను ఏకకాలం లో రైతులకు సక్రమంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా పంపిణీ కార్యక్రమంలో రైతులకు ముందస్తు సమాచారం అందించడంలో వ్యవసాయ శాఖతోపాటు, పోలీస్ అధికారులు కో-ఆపరేటివ్ అధికారులు గ్రామ సెక్రటరీలు కృషి చేసున్నారని, అలాగే యూరియా సక్రమంగా పంపిణీ చేయడానికి పోలీస్ శాఖ వారు తీవ్రంగా కష్టపడుతున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు గారు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ గారు, సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి గారు, వ్యవసాయ శాఖ అధికారి రాజు గారు, వ్యవసాయ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధికారులు, సిబ్బంది , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది

### -ప్రకృతి వరప్రసాదంగా బతుకమ్మ పండుగ

### - ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రవీందర్

### - వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు



**వర్ధన్నపేట/సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త)::** పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అని వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రవీందర్అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు డి రాజకుమారి ఆధ్వర్యంలో బతుకమ్మ రంగురంగుల పూలతో విద్యార్థులు బతుకమ్మను పేర్చారు. అనంతరం దాని చుట్టూ బతుకమ్మ లను ఏర్పాటు చేసి, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు నాగబెల్లి రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రకృతి వరప్రసాదంగా బతుకమ్మ పండుగను భావిస్తారన్నారు. ఆడపడుచులకు ఈ పండుగ ప్రత్యేకమని అన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బ్యాల బెట్రిసు, ఏం అనిత, ఎండి రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, గుడికందుల సురేష్, గాయల సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మారెమ్మ అమ్మవారి శరన్నవరావత్రి కార్యక్రమాలు



**కల్లూరు,సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):** మున్సిపాలిటీ పరిధిలో యన్ యస్ పి తిరువూరు క్రాస్ రోడ్ లో వేంచేసియున్న మారెమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారి శరన్నవ రాత్రోత్సవములు, ప్రతి రోజు హెూమములు,అష్టోత్తర సహస్రనామ కుంకుమార్చన నిర్వహించబడుతుందని ఆలయ వ్యవస్థాపకులు మేచర్ల నాగమల్లేశ్వర్రావు, మాణిక్యమ్మ లు తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవములలో అమ్మవారిని వివిధ అలంకారములతో విశేషంగా అలంకరించబడును. ప్రతిరోజు అమ్మవారి అలంకారముల ,మొదటి రోజు 22-09-2025 సోమవారం ఆశ్వీయుజ శుద్ధ పాఢ్యమి శ్రీ బాలత్రిపురసుందరీదేవి అలంకారము,రెండవ రోజు23-09-2025 మంగళవారం ఆశ్వీయుజ శుద్ధ విదియశ్రీ గాయత్రీదేవి అలంకారము,మూడవ రోజు 24-09-2025 బుధవారం అశ్వీయుజశుద్ధ తదియ శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారము,నాల్గవ రోజు 25-09-2025 ఆశ్వీయుజ శుద్ధ చవితి శ్రీ కాత్యాయనిదేవి అలంకారము,ఐదవ రోజు 26-09-2025 ఆశ్వీయుజ శుద్ధ చవితి శ్రీ మహాలక్ష్మి దేవి(ధనలక్ష్మి అలంకారము,ఆరవ రోజు 27-09-2025 శనివారం ఆశ్వీయుజ శుద్ధ పంచమి శ్రీ లలితా త్రిపురసుందరీదేవి అలంకారము,ఏడవ రోజు 28-09-2025 ఆదివారం ఆశ్వీయుజ శుద్ధ షష్ఠి శ్రీ మహా చండీదేవి(భద్రకాళీదేవి),ఎనిమిదోవ రోజు 29-09-2025 సోమవారం ఆశ్వీయుజ శుద్ధ సప్తమిశ్రీ సరస్వతీదేవి అలంకారము (మూలా నక్షత్రం విద్యార్థులచే పూజ) అలంకరణ చేసి పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ నవరాత్రుల కార్యక్రమం పురస్కరించుకొని అమ్మవారి అలంకారము లు చేయించదలచిన వారు దేవస్థాన కార్యాలయము వారిని సంప్రదించి మీ యొక్క గోత్ర నామములు నమోదు చేయించుకొని పూజా కార్యక్రమములో పాల్గొని తీర్ధప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షములు పొందగలరని వారు తెలిపారు.

# పిన్ని ప్రశాంత్ కు నివాళులర్పించిన రాయల రాము



**తల్లాడ/సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన పిన్ని ప్రశాంత్ ఇటీవల మృతి చెందారు. ఆయన దశదిన కర్మ శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు అయినాల నరసింహారావు, ధూపాటి నాగరాజు తదితరులు ఉన్నారు.

# తల్లాడ మండల లో పంచాయతీ కార్యాలయాలు ముట్టడి




**తల్లాడ/సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ముఖ్య నాయకత్వం మీ గ్రామాల్లో కార్యక్రమాలను విజయవంతం చేయండి అని ఆదేశించిన ప్రకారం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు..తల్లాడ మండలం పినపాక గ్రామపంచాయతీ కార్యాలయం మొట్టడించడం జరిగిందిమందకృష్ణ మాదిగ ముఖ్య అనుచరుడు ఉద్యమ నాయకుడు నారపోగు ప్రసాద్ మాదిగ , తేలపుట్ల కృష్ణ మాదిగ మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో అధికారం కోసం అధికారం రేవంత్ రెడ్డి కోసం 65 లక్షల మంది చేయూత పింఛన్ దారుల ఓట్ల కోసం పింఛన్ పెంచుతామని మాట ఇచ్చి ఓట్లతో అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తూ వృద్ధులు వితంతువులు వికలాంగులు మోసం చేస్తున్నాడని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని సీఎం రాజీనామా చేయాలని పింఛన్ పెంచుకుంటే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని పింఛన్ దారుల పింఛన్ పెంపు అమలు చేయకపోతే త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం భూస్థాపితం కావడం జరుగుతుందని దానికోసం భవిష్యత్తులో మంద కృష్ణ మాదిగ సారధ్యంలో ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమని స్థానిక సంస్థ ఎన్నికల్లో




బుద్ధి చెప్పు తీరుతామని మాట్లాడటం జరిగింది ముట్టడి కార్యక్రమం అనంతరం పంచాయతీ కార్యాలయ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో.. వికలాంగులు వృద్ధులు వితంతువులు, ఎమ్మార్పీఎస్ నాయకత్వం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఏసీబీ అధికారుల దాడులు

**తల్లాడ/సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):** ఫిర్యాదులతో పట్టుకున్న అధికారులు ఏసీబీకి చిక్కిన రెవెన్యూ అధికారులు, జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దూకుడు పెంచారు కొన్ని నెలలుగా వివిధ ప్రభుత్వ శాఖల్లో లంచగొండి అధికారులు ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు కటకటాల్లోకి పంపటం వల్ల ప్రజల్లో కూడా చైతన్యాన్ని కలిగిస్తున్నారు ఏసీబీ డిఎస్పి రమేష్ ఇప్పటికైనా తన బృందంతో అవినీతి అధికారులు భారతం పట్టేందుకు ప్రజలు అధికారుల నెంబర్లు ఇస్తూ చైతన్య పరుస్తూ దూకుడు పెంచారు రైతులు భూమిని రిజిస్ట్రేషన్ కు సంబంధించి లంచం తీసుకున్న విషయంలో తల్లాడ తాసిల్దార్ వంకాయల సురేష్ , ఆర్ ఐ భాస్కరరావు, ధరణి ధరణి ఆపరేటర్లు రెడ్ హ్యాండెడ్ గా తల్లాడ

**ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ దాడులు,**

**భూభారతి రిజిస్ట్రేషన్ కై రూ .10,000 లంచం డిమాండ్..**

ఏసీబీ ఏసీపీ వై రమేష్ నేతృత్వంలో తల్లాడ ఎమ్మార్వో కార్యాలయంలో బుధవారం ఏసీబీ దాడులు నిర్వహించారు భూభారతి రిజిస్ట్రేషన్ కోసం ఓ రైతు




వద్ద నుంచి15. కుంటల రిజిస్ట్రేషన్ కొరకు రూ .10,000 లంచం తీసుకుంటుండగా తాసిల్దార్ వంకాయలపాటి సురేష్ కుమార్,ఆర్ ఐ మాలోతు భాస్కర్ నాయక్,ధరణి ఆపరేటర్ బానోతు శివాజీ రాథోడ్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.




**ఎవరికి ఫిర్యాదు చేయాలి, ,,?**

ప్రభుత్వ కార్యాలయంలో వివిధ పనులు కోసం లంచం అడిగితే1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని?ం9194404461062 నంబర్లకు కానీ ఈ సందర్భంగా ఏసీబీ ఏసీబీ వై. రమేష్ ప్రభుత్వ పరమైన ఎటువంటి పనైనా ఎవరని ఆశ్రయించకుండా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకుండా నిర్భయంగా ఉపయోగించుకోవచ్చని ఈ విషయంలో ఏ ఒక్కరూ భయపడనవసరం లేదని ప్రతి ఒక్కరూ పని మీ హక్కుగా భావించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు హరిలాల్ కి ఘన సన్మానం

### -డాక్టర్ సంకినేని వెంకట్

**వర్ధన్నపేట/ సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో 1990 ,91 ఎస్ఎస్సి బ్యాచ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న హరిలాల్ కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి లింగం శైలజ మేడం అధ్యక్షత వహించగా కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హరిలాల్ ఇదే పాఠశాలలో చదువుకొని ఈ పాఠశాలకు ఉపాధ్యాయునిగా రావడం మా గ్రామ అదృష్టమని కొనియాడారు అదే క్రమంలో ఈ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పాఠశాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ మనబడి పిలుస్తుంది అనే ఒక వాట్సాప్ గ్రూపును తయారుచేసి పూర్వ విద్యార్థులందరినీ ఒక తాటి మీదికి తీసుకొచ్చి ఆయా రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులచే ఆర్థిక సహాయాన్ని పాఠశాలకు అందే విధంగా కృషి చేస్తూ తననే కాకుండా తనతో కలిసి పనిచేసే ఉపాధ్యాయ బృందాన్ని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తూ పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషిచేసిన హరిలాల్ గారికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం మన ల్యాబర్తి గ్రామ ఆత్మ



గౌరవాన్ని నలుదిక్కుల చాటినట్టేనని , జిల్లా అవార్డే కాక హరిలాల్ గారు భవిష్యత్తులో పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచి మనబడి పిలుస్తోంది అనే నినాదాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్లి ల్యాబర్తి పాఠశాలకు రాష్ట్రంలో గుర్తింపు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించే విధంగా కృషి చేయాలని భవిష్యత్తులో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా హరిలాల్ గారు సొంతం చేసుకోవాలని 1990-91%SSC% బ్యాచ్ తరపున కోరుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హరిలాల్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అవార్డు నాకు దక్కింది కాదు గ్రామ ప్రజలందరి సహకారంతోనే పాఠశాల అభివృద్ధి జరుగుతుంది కాబట్టి ప్రజలందరికీ పూర్వ విద్యార్థులందరికీ అవార్డు అంకితం అవుతుందని తెలియజేశారు గ్రామస్తులు అందరి సహకారం నాకుంటే భవిష్యత్తులో ఈ పాఠశాలను రాష్ట్రస్థాయిలో తీర్చిదిద్దుతానని విద్యార్థులను అన్ని రంగాలలో రాష్ట్రంలో గుర్తింపు వచ్చే విధంగా వారు వివిధ రంగాలలో స్థిరపడే విధంగా తీర్చిదిద్దుతానని మీరంతా నన్ను గుర్తించి ఈ సన్మానం చేసినందుకు పూర్వ విద్యార్థులకు ముఖ్యంగా 1990 ,91 %SSC% బ్యాచ్ వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిడి రఘువీర్ గారు, ఉపాధ్యాయ బృందం మరియు 1990 ఖ 1991 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన అడ్డగట్ట రాములు, అన్నంనేని సంపత్ రావు, టి దేవేందర్ రావు, ఎర్రం చంద్రమౌళి, అన్నం నేను పెద్ద సంపత్ రావు, బి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.